# ద్వంద్వ న్యాయం.. సమాఖ్యలో సాధారణం



ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం
**పాలిటీ**

**గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రిమండలి**

- ప్రకరణ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నర్ ఉంటాడు. ఐతే రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్‌నూ నియమించవచ్చు. 1956లో ఏడో రాజ్యాంగ సవరణ ద్వారా ఈ ఏర్పాటు చేశారు.
- గవర్నర్ రాష్ట్రపతి చేత ఐదు సంవత్సరాల కాలానికి నియమించబడి రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకు అధికారంలో ఉంటాడు. కాబట్టి రాష్ట్రపతి గవర్నర్‌ను ఎప్పుడైనా తొలగించవచ్చు.
- గవర్నర్‌గా నియమించే వ్యక్తికి 35 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.
- గవర్నర్‌కు నెలకు మూడు లక్షల యాభై వేల రూపాయల జీతం ఉంటుంది. జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది. రాష్ట్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.
- గవర్నర్ రాష్ట్రంలో రాజ్యాంగపరమైన అధిపతి. అన్ని నియామకాలు, ఆదేశాలు గవర్నర్ పేరుతోనే జరుగుతాయి.
- అధికార విధుల విషయంలో రాష్ట్రపతితో పోల్చవచ్చు. ఐతే గవర్నర్‌కు సైనికాధికారాలు, కోర్టు అధికారాలు, ఉరిశిక్ష రద్దు చేసే అధికారం ఉండదు.
- ప్రకరణ 163 ప్రకారం ముఖ్యమంత్రిని, ముఖ్యమంత్రి సలహా మేరకు ఇతర మంత్రులను నియమిస్తారు. మంత్రులు వ్యక్తిగతంగా గవర్నర్‌కు బాధ్యత వహిస్తారు.

**రాజ్యాంగ సవరణ బిల్లు-పద్ధతులు**

- 20వ భాగం ప్రకరణ 368లో రాజ్యాంగ సవరణ ప్రక్రియ గురించి పేర్కొన్నారు. ఈ పద్ధతిని దక్షిణాఫ్రికా నుంచి గ్రహించారు.
- రాజ్యాంగాన్ని సవరించడానికి మూడు పద్ధతులు ఉన్నాయి.
- సాధారణ మెజారిటీ: ఈ పద్ధతి ద్వారా కొత్త రాష్ట్రాల ఏర్పాటు, జీత భత్యాలు, రాష్ట్ర ఎగువసభ ఏర్పాటు, రద్దు మొదలైన వాటిని సవరిస్తారు.
- ప్రత్యేక మెజారిటీ: ఈ పద్ధతి ద్వారా ప్రాథమిక హక్కులను, ఆదేశిక నియమాలను ఇతర అంశాలను సవరిస్తారు.
- ప్రత్యేక మెజారిటీ+ 50 శాతం రాష్ట్ర శాసన సభల ఆమోదం: ఈ పద్ధతి ద్వారా కేంద్ర రాష్ట్ర సంబంధాలు, అధికార విభజన, రాష్ట్రపతి ఎన్నిక విధానం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధిని పెంచడం రాజ్యాంగ సవరణ ప్రక్రియ మొదలగు వాటిని సవరిస్తారు.
- రాజ్యాంగ సవరణ బిల్లును ఏ సభలో అయినా ప్రతిపాదించవచ్చు.
- ఉభయ సభలు వేర్వేరుగా ఆమోదించాలి. కాబట్టి ప్రతిష్టంభన ఏర్పడితే సంయుక్త సమావేశం ఉండదు. బిల్లు వీగిపోతుంది.
- రాష్ట్రపతి తప్పనిసరిగా రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం తెలపాలి.
- అతిపెద్ద రాజ్యాంగ సవరణ 42వ సవరణ. దీన్ని 'మినీ రాజ్యాంగం' అని అంటారు.
- 2022, జనవరి వరకు 105 రాజ్యాంగ సవరణలు చేశారు.

**భారత న్యాయవ్యవస్థ- సుప్రీంకోర్టు**

- దేశంలో ఏకీకృత, సమగ్ర న్యాయ వ్యవస్థ ఉంది. అంటే న్యాయశాఖ విభజన లేదు. సాధారణంగా సమాఖ్యలో ద్వంద్వ న్యాయ వ్యవస్థ ఉంటుంది.
- 1774లో కలకత్తాలోని ఫోర్టు విలియంలో మొదటిసారి సుప్రీంకోర్టు ఏర్పాటైంది. అప్పటి ప్రధాన న్యాయమూర్తి సర్ ఎలిజా ఇంఫే.
- కారన్‌వాలీస్‌ను భారత న్యాయ వ్యవస్థ పితామహుడిగా పేర్కొంటారు.
- రాజ్యాంగం ఐదో భాగంలో ప్రకరణ 124 నుంచి 147 వరకు సుప్రీంకోర్టు నిర్మాణం, అధికారాలు ప్రస్తావించారు.
- సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పార్లమెంటు చట్టం ద్వారా నిర్ణయిస్తుంది.
- ప్రారంభంలో ఏడుగురు ఇతర న్యాయమూర్తులుండేవారు. ప్రస్తుతం ప్రధాన న్యాయమూర్తి, 33 మంది న్యాయమూర్తులున్నారు.
- సుప్రీంకోర్టుకు మరో పేరు ఫెడరల్ కోర్టు. దీన్ని 1935లో ఏర్పాటు చేశారు.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించాలంటే ఏదైనా హైకోర్టును ఐదు సంవత్సరాలుగా న్యాయమూర్తిగా కాని లేదా ఏదైనా హైకోర్టులో 10 సం.లుగా న్యాయవాదిగా కాని పని చేసి ఉండాలి.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కనీస వయోపరిమితి లేదు. పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లు.
- ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నెల వేతనం రూ. 2.8 లక్షల రూపాయలు. ఇతర సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నెల వేతనం రూ. 2.5 లక్షలు.
- సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల తొలగింపులో తేడా లేదు. అవినీతి, అసమర్థత అనే కారణాలతో పార్లమెంట్ ప్రత్యేక మెజారిటీ తీర్మానం మేరకు రాష్ట్రపతి తొలగిస్తారు.
- ఇంతవరకు ఏ న్యాయమూర్తిని తొలగించలేదు. 1993లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి వి.రామస్వామిపై అభిశంసన తీర్మానం లోక్‌సభలో ప్రవేశపెట్టినప్పటికీ అది వీగిపోయింది.
- సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసిన దినకరన్‌పై రాజ్యసభలో అభిశంసన తీర్మానం పరిగణనలో ఉంది.
- కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి సౌమిత్రసేన్‌ను తొలగింపుపై రాజ్యసభ తీర్మానాన్ని ఆమోదించింది. కానీ వీరు రాజీనామా చేశారు.

**జాతీయ న్యాయ నియామకాల కమిషన్**

- 2014లో 99వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.
- సుప్రీంకోర్టు, హైకోర్టులో న్యాయమూర్తుల నియామకం, బదిలీ మొదలైన విషయాలు సూచనలు చేస్తుంది. ఇందులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇద్దరు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులు, కేంద్ర న్యాయశాఖ మంత్రి, ఇద్దరు ప్రముఖులు ఉంటారు. దీనికి సంబంధించి కొత్తగా 124(ఎ), 124(బి), 124(సి) ప్రకరణలు చేర్చారు. ఈ సవరణ రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు 2015లో కొట్టివేసింది.

**సుప్రీంకోర్టు అధికారాలు**

**ప్రారంభ అధికారాలు**

- కొన్ని వివాదాలను సుప్రీంకోర్టులోనే పరిష్కరించుకోవాలి. ఉదా: కేంద్ర, రాష్ట్ర, అంతర్రాష్ట్ర వివాదాలు, ప్రాథమిక హక్కుల పరిరక్షణ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక వివాదాలు.

**అప్పీల్ అధికారాలు**

- హైకోర్టు చెప్పిన తీర్పులు సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకోవచ్చు. ఇందులో రాజ్యాంగపరమైన, సివిల్, క్రిమినల్ వివాదాలు ఉంటాయి.

ప్రత్యేక అనుమతితో అప్పీల్

- ప్రకరణ 136 ప్రకారం కొన్ని సందర్భాల్లో సుప్రీంకోర్టు ప్రత్యేక అనుమతితో కూడా అప్పీల్ చేసుకోవచ్చు.

**సలహా అధికారాలు**

- ప్రకరణ 143 ప్రకారం రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరవచ్చు. చట్టపరమైన, రాజ్యాంగపరమైన, వాస్తవాలకు సంబంధించిన అంశాలపై సలహాలను కోరవచ్చు.
- సుప్రీంకోర్టు సలహా ఇవ్వవచ్చు లేదా నిరాకరించవచ్చు లేదా పాటించకపోవచ్చు. ఇంతవరకు 16 పర్యాయాలు సుప్రీంకోర్టు సలహాలను కోరారు.

**కోర్ట్ ఆఫ్ రికార్డ్**

- ప్రకరణ 129 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పులను దేశంలోని అన్ని సంస్థలు, వ్యక్తులు, దిగువ న్యాయస్థానాలు పాటించాలి. ఎవరైనా ఉద్దేశపూర్వకమైన తీర్పులను ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కరణ నేరంగా శిక్షలు విధిస్తారు.

**రిట్లు జారీ చేసే అధికారం**

- ప్రకరణ 32 ప్రకారం సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కుల పరిరక్షణకు రిట్లు జారీ చేస్తుంది.

**న్యాయ సమీక్ష అధికారం**

- పార్లమెంటు రూపొందించిన చట్టాలు, ప్రభుత్వ ఆదేశాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే వాటిని సుప్రీంకోర్టు కొట్టివేస్తుంది. దీన్నే న్యాయ సమీక్ష అధికారం అంటారు. దీని గురించి ప్రకరణ 13లో స్పష్టంగా పేర్కొన్నారు.

**ఇతర అధికారాలు**

- ప్రకరణ 142 ప్రకారం సుప్రీంకోర్టుకు విశిష్ట అధికారాలు ఉంటాయి. సుప్రీంకోర్టు తీర్పులు పార్లమెంట్ చట్టాల వలె పని చేస్తాయి. తన తీర్పుల అమలు కోసం ప్రత్యేక ఆదేశాలు జారీ చేయవచ్చు. దీన్నే 'సంపూర్ణ న్యాయం' అంటారు.

**రాజ్యాంగ ధర్మాసనాలు**

- ప్రకరణ 145 ప్రకారం రాజ్యాంగ ధర్మాసనంలో కనీసం ఐదు మంది జడ్జీలు ఉండాలి. 1973లో కేశవానంద భారతీ కేసులో సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ (13) ఏర్పాటు అయింది. ఇంతవరకు ఇదే అతిపెద్ద రాజ్యాంగ ధర్మాసనం.

**హైకోర్టు**

- మొదటి హైకోర్టును 1861 చట్టం ద్వారా 1862లో కలకత్తాలో ఏర్పాటు చేశారు.
- ప్రకరణ 214 ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఒక హైకోర్టు ఉంటుంది.

**ఉమ్మడి హైకోర్టులు**

- ప్రకరణ 231 ప్రకారం రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు పార్లమెంట్ చట్టం ద్వారా ఉమ్మడి హైకోర్టు ఏర్పాటు చేయొచ్చు.
- ప్రస్తుతం మహారాష్ట్రలో గోవాకు ముంబైలో హర్యానా, పంజాబ్‌కు చండీగఢ్‌లో అలాగే ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్‌కు అసోంలోని గువాహటిలో హైకోర్టులు ఉన్నాయి.
- సొంత హైకోర్టు ఉన్న ఏకైక కేంద్రపాలిత ప్రాంతం ఢిల్లీ. మిగిలిన కేంద్రపాలిత ప్రాంతాలు సమీప రాష్ట్ర హైకోర్టు పరిధిలోకి వస్తాయి.
- ప్రస్తుతం దేశంలో 25 హైకోర్టులున్నాయి.
- ముంబై హైకోర్టుకు మూడు బెంచీలు. గువాహటి హైకోర్టుకు రెండు సర్క్యూట్ బెంచీలు ఉన్నాయి.
- ఈ మధ్యనే త్రిపుర, మణిపూర్, మేఘాలయా, ఏపీలకు ప్రత్యేక హైకోర్టులు ఏర్పాటు చేశారు.
- హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు. 65 ఏళ్లకు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- ప్రారంభంలో హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సుకు 60 ఏళ్లుగా ఉండేది. 1963లో 15వ రాజ్యాంగ సవరణ ద్వారా 62 ఏళ్లకు పెంచారు.
- ప్రస్తుతం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నెల వేతనం రూ. 2.5 లక్షలు.
- హైకోర్టు న్యాయమూర్తులు వారి రాజీనామా పత్రాలను రాష్ట్రపతికి సమర్పిస్తారు.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత దేశంలో ఏ న్యాయస్థానంలోనూ న్యాయవాద వృత్తి చేపట్టరాదు.
- హైకోర్టు న్యాయమూర్తులు వారు పని చేసిన హైకోర్టులు మినహా మిగతా హైకోర్టుల్లో లేదా సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తి చేపట్టొచ్చు.
- హైకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్రపతి బదిలీ చేయొచ్చు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించాలి.

**సబార్డినేట్ కోర్టులు (దిగువ కోర్టు)**

- హైకోర్టు కింద ఉండే కోర్టులను సబార్డినేట్ కోర్టులు అంటారు.
- భారత రాజ్యాంగంలో ప్రకరణలు 233 నుంచి 237 వరకు సబార్డినేట్ కోర్టుల గురించి వివరణ ఉంది.
- ఇందులోని న్యాయమూర్తులను రాష్ట్ర గవర్నర్ హైకోర్టును సంప్రదించి నియమిస్తారు.

**హైకోర్టు అధికారాలు**

**ప్రారంభ అధికారాలు**

- పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల సభ్యుల ఎన్నిక వివాదాలు, కాపీరైట్ చట్టాలు, సముద్రయానం, తీర ప్రాంత వివాదాలు మొదలైన అంశాలు ప్రారంభ పరిధిలోకి వస్తాయి.

**అప్పీల్ అధికారాలు**

- జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పులను హైకోర్టుకు అప్పీల్ చేసుకోవచ్చు. సెషన్స్ కోర్టు విధించిన మరణశిక్షను హైకోర్టు ధ్రువీకరించాల్సి ఉంటుంది.

**కోర్ట్ ఆఫ్ రికార్డ్**

- హైకోర్టు తీర్పులను రాష్ట్రంలోని అన్ని దిగువ న్యాయస్థానాలు తప్పనిసరిగా పాటించాలి.

**రిట్లు జారీ చేసే అధికారం**

- ప్రకరణ 226 ప్రకారం హైకోర్టు వివిధ రిట్లను జారీ చేస్తుంది.

**న్యాయ సమీక్ష అధికారం**

- ప్రకరణ 226 ప్రకారం కేంద్ర, రాష్ట్ర చట్టాల రాజ్యాంగబద్ధతను, చట్టబద్ధతను పరిశీలించి వాటి చెల్లుబాటుపై తీర్పులు చెబుతుంది.

**దిగువ కోర్టులు**

- భారత రాజ్యాంగంలోని ఆరో భాగంలో 233 నుంచి 237 వరకు గల ప్రకరణల్లో సబార్డినేట్ కోర్టులు లేదా అధీన న్యాయస్థానాల గురించి ప్రస్తావించారు.
- హైకోర్టు తర్వాత వచ్చే దిగువ కోర్టులను సబార్డినేట్ కోర్టులు అంటారు. వీటిలో జిల్లా కోర్టులు, సిటీ సివిల్ కోర్టులు, మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులుంటాయి.

**జిల్లా న్యాయమూర్తుల నియామకం**

- ప్రకరణ 233 ప్రకారం జిల్లా న్యాయమూర్తుల నియామకం, పదోన్నతి విషయాల్లో గవర్నర్ హైకోర్టును సంప్రదించి తదుపరి ఆదేశాలు జారీ చేస్తారు.
- జిల్లా న్యాయమూర్తుల ఎంపిక, నియామకం, పదోన్నతి, బదిలీ తదితర సర్వీసు విషయాల్లో రాష్ట్ర గవర్నర్ హైకోర్టును సంప్రదించి ఆదేశాలు జారీ చేస్తాయి.

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### దరఖాస్తులు ప్రారంభం..

**దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే జోన్లలో ఏఎల్‌పీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆర్ఆర్‌బీ ఆహ్వానిస్తుంది.**

- మొత్తం ఖాళీలు: 9970
- సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వేలో 1500 ఖాళీలు ఉన్నాయి
- పోస్టులు: అసిస్టెంట్ లోకో పైలట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 11
- వెబ్‌సైట్: https://indianrailways.gov.in

### ఎన్‌జీఆర్ఐలో...

**హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 11
- పోస్టులు: జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- విభాగాలు: జనరల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, స్టోర్ అండ్ పర్చేజ్
- అర్హతలు: ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ టైపింగ్ వచ్చి ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 5
- వెబ్‌సైట్: https://www.ngri.res.in

### సీపెట్‌లో...

**చెన్నైలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: అసోసియేట్ ప్రొఫెసర్, ప్లేస్‌మెంట్ కన్సల్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 28
- వెబ్‌సైట్: https://www.cipet.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్-1 : జనరల్ ఎస్సే, ఆర్.ఆర్.బి. జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రపంచ ఆకలి సూచీ 2024లో భారత స్థానం?

ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం
**జనరల్ నాలెడ్జ్**



1. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ 2024 విజేత దొమ్మరాజు గుకేశ్ గురించి సరైన అంశం?
   1) అతి చిన్న వయస్సులో (18 సం.) ఈ ఘనత సాధించి రికార్డు సృష్టించాడు
   2) ఇతని తల్లిదండ్రుల స్వస్థలం తిరుపతి. తమిళనాడులో స్థిరపడ్డారు
   3) 18వ ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ 2024, నవంబర్‌లో సింగపూర్‌లో జరిగింది
   4) పైవన్నీ సరైనవే
2. 2024లో నోబెల్ పురస్కార గ్రహీతలు?
   1) శాంతి- నిహాన్ హిడాంక్యో (జపాన్)
   2) సాహిత్యం- హాన్‌కాంగ్ (దక్షిణ కొరియా
   3) వైద్య రంగం- విక్టర్ ఆంబ్రోస్, గ్యారీరవకున్
   4) పైవన్నీ సరైనవే
3. 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల (2022) గురించి సరైనది?
   1) ఉత్తమ చిత్రం- ఆట్టమ్ (మలయాళం)
   2) ఉత్తమ నటుడు- రిషబ్ శెట్టి (కాంతార, కన్నడ చిత్రం)
   3) ఉత్తమ ప్రాంతీయ చిత్రం- కార్తికేయ
   4) పైవన్నీ సరైనవే
4. 96వ ఆస్కార్ అవార్డుల (2024)కు సంబంధించి సరైనది?
   1) ఉత్తమ చిత్రం- ఓపెన్ హైమర్
   2) ఉత్తమ దర్శకుడు- క్రిస్టఫర్ నోలస్
   3) ఉత్తమ నటి- ఎమ్మాస్టోన్ (పూర్ థింగ్స్ సినిమా)
   4) పైవన్నీ సరైనవే
5. 2024లో ఎవరికి భారతరత్న పురస్కారం లభించింది?
   1) పీవీ నరసింహారావు
   2) స్వామినాథన్
   3) కర్పూరీ ఠాకూర్
   4) పై అందరికి
6. 2024 టీ-20 ప్రపంచకప్ విజేత ఎవరు?
   1) ఇండియా
   2) వెస్టిండీస్
   3) దక్షిణాఫ్రికా
   4) శ్రీలంక
7. పారిస్ ఒలింపిక్స్-2024కు సంబంధించి సరైనది?
   1) దీని థీమ్ 'గేమ్స్ వైడ్ ఓపెన్'
   2) అమెరికా అత్యధిక పతకాలు (126) సాధించింది
   3) భారత్ రజతం, ఐదు కాంస్యాలు సాధించి 71వ స్థానంలో నిలిచింది
   4) పైవన్నీ సరైనవే
8. పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హతకు గురైనది ఎవరు?
   1) నీరజ్ చోప్రా
   2) అమన్ సెహ్రావత్
   3) వినేశ్ ఫొగాట్
   4) స్వప్నిల్ కుశాలే
9. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవ (2024, జూన్ 21) థీమ్?
   1) యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ
   2) ఆరోగ్యం- ఆనందం
   3) యోగా ఫర్ గ్లోబల్ పీస్
   4) బాడీ అండ్ మైండ్ యూనిటీ
10. గగన్‌యాన్ కోసం ఎంపికైన భారత వ్యోమగాములు?
    1) ప్రశాంత్ బాలకృష్ణ నాయర్
    2) అజిత్ కృష్ణన్
    3) అంగద్ ప్రతాప్
    4) పైవారందరూ
11. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 2024, నవంబర్ 26 నాటికి ఎన్ని సంవత్సరాలైంది?
    1) 65 2) 75 3) 70 4) 60
12. 2024 నాటికి ప్రపంచ జనాభా సుమారుగా?
    1) 820 కోట్లు
    2) 730 కోట్లు
    3) 920 కోట్లు
    4) 620 కోట్లు
13. జమిలి ఎన్నికలపై నివేదిక ఇచ్చిన కమిటీ?
    1) రామ్‌నాథ్ కోవింద్
    2) శశిథరూర్
    3) ఓం బిర్లా
    4) అమిత్ షా
14. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పర్యావరణ సమస్యలపై భాగస్వామ్య పక్షాల 29 సదస్సు (కాప్-29) ఎక్కడ జరిగింది?
    1) బాకు (అజర్ బైజాన్)
    2) టోక్యో (జపాన్)
    3) ఓస్లో (నార్వే)
    4) జెనీవా (స్విట్జర్లాండ్)
15. 18వ లోక్‌సభకు సంబంధించి సరైన అంశం?
    1) తొలి సమావేశం జూన్ 24న జరిగింది
    2) స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నికయ్యారు
    3) 74 మంది మహిళా సభ్యులున్నారు
    4) పైవన్నీ
16. ఇటీవల కేరళ రాష్ట్రంలో ప్రకృతి విలయం కొండచరియల వల్ల నష్టపోయిన ప్రాంతం?
    1) వయనాడ్
    2) మున్నార్
    3) కోజికోడ్
    4) అలెప్పీ
17. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గురించి సరైనది?
    1) జస్టిస్ సంజయ్ ఖన్నా
    2) 51వ ప్రధాన న్యాయమూర్తి
    3) పై రెండు సరైనవే
    4) రెండూ సరికావు
18. గతంలో ఉన్న నేర చట్టాల స్థానంలో నూతన నేర చట్టాల పేర్లను గుర్తించండి.
    1) భారతీయ శిక్షాస్మృతి- నాగరిక సురక్ష సంహిత
    2) క్రిమినల్ ప్రొసీజర్ కోడ్- భారత
    3) భారత సాక్ష్య చట్టం- భారత సాక్ష్య అధినియమం
    4) పైవన్నీ
19. కింది వాటిలో సరైనది?
    1) 47వ అమెరికా అధ్యక్షుడిగా రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు
    2) అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్
    3) అమెరికా అధ్యక్ష భవనాన్ని వైట్‌హౌస్ అంటారు
    4) పైవన్నీ
20. బ్రిటన్ నూతన ప్రధాని ఎవరు?
    1) కీర్ స్టార్మర్
    2) రిషి సునాక్
    3) జేమ్స్ మూర్
    4) రిజర్ట్ సైమన్
21. కింది వాటిలో సరైనవి?
    1) శ్రీలంక నూతన అధ్యక్షుడు- కుమార దిసనాయకే
    2) శ్రీలంక నూతన ప్రధాని- హరిణి అమరసూర్య
    3) జపాన్ నూతన ప్రధాని- షిగేరు ఇషిబా
    4) పైవన్నీ
22. మాదకద్రవ్యాలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్?
    1) 1933
    2) 1930
    3) 1913
    4) 1911
23. రైలు ప్రమాదాలను నివారించేందుకు అభివృద్ధిపరిచిన రక్షణ వ్యవస్థ పేరు?
    1) కవచ్
    2) భీమ్
    3) స్వశక్తి
    4) నిర్మాణ్
24. దేశంలో అతిపొడవైన సముద్రపు వంతెన అటల్ సేతును ఎక్కడ ప్రారంభించారు?
    1) ముంబయి
    2) కలకత్తా
    3) కొచ్చిన్
    4) కాండ్ల
25. 129 రాజ్యాంగ సవరణ బిల్లు దేనికి సంబంధించినది?
    1) జమిలి ఎన్నికలు
    2) మహిళా రిజర్వేషన్లు
    3) ఉమ్మడి పౌర నియమావళి
    4) ఎన్నికల ఖర్చు నియంత్రణ
26. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ?
    1) రాజీవ్ గౌబా
    2) కులదీప్ కుమార్
    3) రాజీవ్ బన్సాల్
    4) నరహరి
27. తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎవరు?
    1) సుదర్శన్ రెడ్డి
    2) రామకృష్ణా రెడ్డి
    3) డీఎన్ ప్రసాద్
    4) చక్రపాణి
28. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి ఎవరి పేరు పెట్టారు?
    1) మల్లు స్వరాజ్యం
    2) రుద్రమదేవి
    3) చాకలి ఐలమ్మ
    4) పండిత రమాబాయి
29. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యానికి పెట్టిన పేరు?
    1) మహాలక్ష్మి
    2) చేయూత
    3) ధరణి
    4) స్త్రీ శక్తి
30. మహాకుంభమేళాను ఉత్తరప్రదేశ్‌లో ఎక్కడ నిర్వహిస్తారు?
    1) ప్రయాగ్‌రాజ్
    2) లక్నో
    3) మీరట్
    4) అలీఘర్
31. ప్రపంచ ఆకలి సూచీ 2024లో భారత స్థానం?
    1) 102
    2) 105
    3) 108
    4) 112
32. దేశంలో అత్యంత కాలుష్య నగరం?
    1) ఢిల్లీ
    2) ముంబయి
    3) కలకత్తా
    4) హైదరాబాద్
33. దేశంలో తొలి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నగరంగా గుర్తించిన ప్రదేశం?
    1) లక్నో
    2) కాన్పూర్
    3) బెంగళూరు
    4) హైదరాబాద్
34. చంద్రుడిపై విజయవంతంగా దిగిన తొలి ప్రైవేట్ వాణిజ్య వ్యోమనౌక?
    1) డిస్కవరి
    2) ఒడిసియస్
    3) ఎక్స్‌ప్లోరర్
    4) స్పేస్‌జెట్
35. ఆర్బీఐ గవర్నర్‌గా నియమితులైనవారు?
    1) సంజయ్ మల్హోత్ర
    2) జేఆర్ జోషి
    3) శక్తికాంత దాస్
    4) కృష్ అరోరా
36. అత్యధిక కేసులు పరిష్కరించి అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకున్న తెలంగాణ న్యాయమూర్తి?
    1) అమర్‌నాథ్ గౌడ్
    2) అమరేశ్వరి
    3) సత్యనారాయణ
    4) కష్టప్‌పటేల్
37. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎవరు?
    1) నాగిరెడ్డి
    2) రాణి కుముదుని
    3) రామకృష్ణారావు
    4) శాంతకుమారి
38. భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గురించి సరైనది?
    1) నూతనంగా కుంద్రు సంజయ్ మూర్తి నియమితులయ్యారు
    2) ఈ పదవి చేపట్టిన మొదటి తెలుగువారు
    3) పై రెండు సరైనవి
    4) పై రెండు సరికావు
39. కింది వాటిలో సరైనవి?
    1) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్- ప్రీతి సుడాన్
    2) టీఎస్‌పీఎస్సీ చైర్మన్- బుర్రా వెంకటేశం
    3) తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి- శాంతకుమారి
    4) పైవన్నీ
40. ఎస్బీఐ నూతన చైర్మన్ ఎవరు?
    1) చల్లా శ్రీనివాసులు
    2) అనురాగ్ అగర్వాల్
    3) సదానంద వసంత్
    4) అశ్విత్ గోయంక
41. 19వ అలీనోద్యమ దేశాల శిఖరాగ్ర సదస్సు 2024 ఎక్కడ జరిగింది?
    1) కంపాల
    2) రియోడిజనీరో
    3) బెర్లిన్
    4) న్యూయార్క్
42. 76వ గణతంత్ర దినోత్సవ అతిథి ఎవరు?
    1) మహ్మద్ మయుజ్జు
    2) జిన్‌మే కేసర్
    3) అనవర్ ఇబ్రహిం
    4) ప్రబోవో సుబియాంటో (ఇండోనేషియా)
43. 'వై భారత్ మ్యాటర్స్' పుస్తక రచయిత ఎవరు?
    1) దీపా మాలిక్
    2) దినేశ్ సాహ్రా
    3) ఎస్.జయశంకర్
    4) అమిత్ మాథోర్
44. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 21
    2) నవంబర్ 21
    3) జనవరి 21
    4) మే 21
45. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి ఎవరు?
    1) పీ శ్రీనివాసరెడ్డి
    2) కొండా సురేఖ
    3) సీతక్క
    4) శ్రీధర్‌బాబు
46. కింది వారిలో ఎవరు ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతానికి మహిళా ముఖ్యమంత్రిగా పని చేయలేదు?
    1) ఆతిశీ మర్లేనా
    2) సుష్మాస్వరాజ్
    3) షీలాదీక్షిత్
    4) మార్గరెట్ అల్వా
47. NEET పరీక్ష పేపర్ లీకేజీపై నియమించిన విచారణ కమిటీకి చైర్మన్ ఎవరు?
    1) రణదీప్ గులేరియా
    2) కె.రాధాకృష్ణన్
    3) బీజే రావ్
    4) ఆదిత్య మిట్టల్
48. కింది వాటిలో సరైనవి?
    1) త్రిపుర గవర్నర్- ఎన్.ఇంద్రసేనారెడ్డి
    2) హర్యానా గవర్నర్- బండారు దత్తాత్రేయ
    3) తెలంగాణ గవర్నర్- జిష్ణుదేవ్ వర్మ
    4) పైవన్నీ సరైనవే
49. పర్యావరణ విషయంలో 'డర్టీ డజన్'గా అని దేన్ని అంటారు?
    1) అత్యంత హానికరమైన గ్రీన్‌హౌస్ గ్యాసెస్
    2) 12 ఓజోన్ క్షీణత పదార్థాలు
    3) 12 నిరంతర సేంద్రీయ కాలుష్యాలు
    4) సముద్రాలను కలుషితం చేసే 12 దేశాలు
50. ధర్మసభ గురించి సరైనది?
    1) దీన్ని 1829లో రమాకాంత్ దాబే స్థాపించారు
    2) ఇది 'సతీ'ని ప్రోత్సహించింది
    3) బ్రహ్మ సమాజానికి వ్యతిరేకంగా స్థాపించారు
    4) పైవన్నీ
51. వ్యక్తులు, పత్రికలను జతపర్చండి?

| | |
|---|---|
| 1. రాజా రామ్మోహన్ రాయ్ | ఎ. సంవాద కౌముది |
| 2. దేవేంద్రనాథ్ ఠాగూర్ | బి. తత్వబోధిని |
| 3. కేశవ చంద్రసేన్ | సి. ఇండియన్ మిర్రర్ |
| 4. వివేకానంద | డి. ఉద్బవ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 4 | 3. 4 | 4. 4 |
| 5. 4 | 6. 1 | 7. 4 | 8. 3 |
| 9. 1 | 10. 4 | 11. 2 | 12. 1 |
| 13. 1 | 14. 1 | 15. 4 | 16. 1 |
| 17. 3 | 18. 4 | 19. 4 | 20. 1 |
| 21. 4 | 22. 1 | 23. 1 | 24. 1 |
| 25. 1 | 26. 1 | 27. 1 | 28. 3 |
| 29. 1 | 30. 1 | 31. 2 | 32. 1 |
| 33. 4 | 34. 1 | 35. 2 | 36. 1 |
| 37. 2 | 38. 3 | 39. 4 | 40. 1 |
| 41. 1 | 42. 4 | 43. 3 | 44. 1 |
| 45. 1 | 46. 3 | 47. 1 | 48. 4 |
| 49. 3, | 50. 4, | 51. 1, | |

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..